వెన్నుపోటు రాజకీయాలు అరుణకు అలవాటే..

- కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న వంశీచంద్‌రెడ్డి

మక్తల్ టౌన్, ఏప్రిల్ 10 : డీకే అరుణకు వెన్నుపోటు పొడిచే రాజకీయాలు మొదటి నుంచే అలవాటని, ఆమె నిజంగానే గడీల దొరసాని అని కాంగ్రెస్ పార్టీ పాలమూరు ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అధ్యక్షతన బుధవారం మక్తల్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డితో కలిసి హాజరై మాట్లాడారు. నడిగడ్డ నాయకురాలికి రాజకీయ భవిష్యత్‌ను ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. పాన్‌గల్ జెడ్పీటీసీగా పోటీలో దింపి మెజార్టీతో డీకే అరుణను గెలిపించిన ఘనత తమ పార్టీదన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయ జీవితం ప్రారంభించిన డీకే అరుణ పార్టీలో ఎన్నో పదవులు అనుభవించి చివరకు బీజేపీలో చేరిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇష్టమొచ్చినట్లు మాట్లాడిన డీకే అరుణను దొరసాని అని సీఎం అనడం సమంజసమేనన్నారు. ఉమ్మడి జిల్లావాసులు డీకే అరుణను దొరసానిగా పిలుస్తూ ద్రోహం చేసే నాయకురాలిగా ముద్రవేశారన్నారు. అప్పుడు పాన్‌గల్‌లో పోటీ చేసిన అరుణ నాన్ లోకల్ కానప్పుడు.. ప్రస్తుతం పాలమూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను నాన్ లోకల్ అంటున్నదని, ఆమెకు పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత బంగ్లా రాజకీయాలను పాలమూరు ఎంపీ ఎన్నికల్లో ఉపయోగించాలనే లక్ష్యంతో డీకే అరుణ తిరుగుతుందన్నారు. గతంలో మంత్రిగా ఉన్నప్పుడు మక్తల్ మండలం సంగంబండ పెద్ద వాగుపై నిర్మించిన ప్రాజెక్టుకు వారి తండ్రి పేరు పెట్టి, నిర్వాసితులకు ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించలేకపోయిన అసమర్థురాలు డీకే అరుణ అని పేర్కొన్నారు.

సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ వనజ, మాజీ జెడ్పీటీసీ లక్ష్మిరెడ్డి, ఎంపీపీలు హనుమంతు, చంద్రకాంత్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ వెంకటేశ్‌తోపాటు కార్యకర్తలు, మండల నాయకులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల(బాలానగర్), ఏప్రిల్ 10 : బాలానగర్ మండలం పెద్దరేవల్లిలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను బుధవారం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రారంభించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని సూచించారు.

ఈద్గాను సందర్శించిన ఎమ్మెల్యే

సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10 : రంజాన్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని ఈద్గాను ఎమ్మెల్యే పర్ణికారెడ్డి బుధవారం సందర్శించారు. నమాజ్ చేసుకునేందుకు చేపడుతున్న పనులను పరిశీలించి టెంట్లు, మంచినీటి వసతి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సలీం, ఈద్గా కమిటీ చైర్మన్ అమీరుద్దీన్, మహిమూద్ ఖురేషీ, యూసుఫ్‌తాజ్, అబ్దుల్ రహమాన్ తాజ్, నాయకులు, స్థానిక ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ

జడ్చర్ల, ఏప్రిల్ 10 : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేట అంబాభవాని ఆలయంలో త్రైత సిద్ధాంతం తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మిద్దె నాగరాజు, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రెడ్డి, నరేశ్, శ్రీనివాసులు, వంశీ, నాగరాజు, వెంకటేశ్, రమేశ్ ఉన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JADCHERLA.
O.S.No. 111 of 2023
Between:
Smt. Gummudala Manjula and others ...Plaintiffs.
And
V. Ramulu Goud and others .. Defendants
NOTICE
To,
D-3. K.Srisailam son of K. Jangaiah, age 41 years, Occupation: business, resident of H.No. 6-1-82/A, Ganesh Nagar colony, Mahabubnagar town and district.
D-4. Smt. K. Srilatha wife of K. Srisailam age 32 years, Occupation: private employee, resident of H.No.6-1-82/A, Ganesh Nagar colony, Mahabubnagar town and district.
Whereas the Plaintiffs have instituted a suit for Partition and separate possession of the suit schedule property against you as Defendant No.3 and 4 in the above said suit, before the above said Hon'ble court and the same is pending for your appearance as Defendant No.3 and 4 on 01-05-2024. Therefore, you're hereby directed to appear before above said Hon'ble Court on 01-05-2024 at 10-30 A.M. through pleader or in person, if otherwise the matter will be set ex-Parte in your absence.
Date: 11-04-2024.
// By order of the Court//
V.VIJAYA BHASKER GOUD, ADVOCATE, H.No.7-36/2, Sambhashiva Colony, SHADNAGAR, Cell No: 9866693642.

N THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JADCHERLA.
O.S.No. 90 of 2021
Between:
V. Ramulu Goud ..Plaintiff.
And
K. Srisailam & another .. Defendants
NOTICE
To,
D-2: Smt. K. Srilatha wife of K. Srisailam age 32 years, Occupation: private employee, resident of H.No.6-1-82/A, Ganesh Nagar colony, Mahabubnagar town and district.
Whereas the Plaintiff have instituted a suit for cancellation of GPA against you as Defendant No.2 in the above said suit, before the above said Hon'ble court and the same is pending for your appearance as Defendant No.2 on 01-05-2024. Therefore, you're hereby directed to appear before above said Hon'ble Court on 01-05-2024 at 10-30 A.M. through pleader or in person, if otherwise the matter will be set ex-Parte in your absence.
Date: 11-04-2024.
// By order of the Court//
K.SUGUNAKAR GOUD
KHAJA IFTEKARUDDIN
ADVOCATES,
H.No.5-2-16/2/D, Vallabnager, MAHABUBNAGAR
Cell No: 9440930576.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All
ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ఎడవెల్లిలో తాగునీటి కష్టాలు

- గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్ శ్రీహర్ష
- తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం

ఊట్కూర్, ఏప్రిల్ 10 : మండలంలోని ఎడవెల్లి ప్రజలు తాగునీటి సమస్యతో సతమతమవుతున్నారు. కొన్ని నెలలుగా గ్రామానికి మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో పొలాల్లోని బోరుబావులను ఆశ్రయిస్తున్నారు. మూడువేల జనాభా ఉన్న గ్రామంలో ఒక్క చేతిపంపు కూడా లేకపోవడం, గ్రామానికి నీటి సరఫరా చేసే బోర్లలో జలం అడుగంటి పోయింది. విషయం తెలుసుకున్న కలెక్టర్ శ్రీహర్ష బుధవారం గ్రామాన్ని సందర్శించి తాగునీటి వనరులను పరిశీలించారు. చెరువు కట్ట సమీపంలో కొత్తగా బోరు డ్రిల్ చేయించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం మక్తల్ మండలంలోని కాచ్‌వార్ నుంచి గ్రామానికి తాగునీటిని సరఫరా చేసే మిషన్ భగీరథ పైప్‌లైన్‌ను పరిశీలించి ఇబ్బందులను తెలుసుకున్నారు. కాచ్‌వార్ వద్ద ఉన్న భగీరథ మెయిన్ పైప్‌లైన్ నుంచి పంపింగ్ చేస్తే గ్రామానికి తాగునీటి సమస్య తీరుతుందని గ్రామస్తులు కోరడంతో కలెక్టర్ అనుమతి తెలుపుతూ సమస్యను త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయగౌడ్, ఎంపీవో రాజు, ఎంపీటీసీ జయమ్మ, మాజీ సర్పంచ్ శంకరయ్య పాల్గొన్నారు.

బడుల బలోపేతానికి కృషి చేయాలి

మక్తల్ టౌన్, ఏప్రిల్ 10 : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో సర్కారు బడులను అభివృద్ధి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం మక్తల్‌లోని రాయల్ ఫంక్షన్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి, విద్యాశాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని సర్కారు బడులకు అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్‌గా ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు వ్యవహరిస్తారని, కో చైర్మన్‌గా హెచ్ఎం ఉంటారన్నారు. ఈ ఇద్దరితోపాటు కమిటీలో ప్రతి తరగతి నుంచి ముగ్గురు విద్యార్థుల తల్లిదండ్రులు సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. కమిటీలో అన్ని సామాజిక వర్గాలకు చెందిన మహిళలకు చోటు కల్పిస్తామన్నారు.

మక్తల్ టౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

ఈ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు రెండేళ్లపాటు కొనసాగుతాయని, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు తీర్మానాలు చేసి అభివృద్ధి పనులు చేస్తారని చెప్పారు. ఈ కమిటీలు విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరు శాతాన్ని పరిశీలించడంతోపాటు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, పాఠశాల అభివృద్ధి పనులతోపాటు ప్రభుత్వపరంగా పాఠశాలలకు మంజూరైన నిధుల వినియోగంలోనూ కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. కాగా ఈ కమిటీల ద్వారా రూ.25వేల వరకు కిటికీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్ల మరమ్మతులు, తరగతిగదిలో స్విచ్ బోర్డుల ఏర్పాటు పనులను చేసుకోవచ్చని తెలిపారు. రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు చేసే అభివృద్ధి పనులకు ఎంపీడీవో అనుమతి తీసుకోవాలని సూచించారు. లక్షకు మించితే తాను అనుమతిస్తానని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనులన్నీ పాఠశాలలు పునఃప్రారంభం అయ్యేలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులకు టెండర్లు పిలవాల్సిన అవసరం లేదని, కమిటీలు తీర్మానం చేసిన వారికే అప్పజెప్పాలని చెప్పారు. మే 10లోగా పనులు పూర్తిచేస్తే జూన్ 10లోగా రంగులు వేస్తారన్నారు. రాజకీయాలకు అతీతంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. నియోజకవర్గంలోని అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఖాతాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి నాలుగోవంతు నిధులను విడుదల చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు ఆర్డీవో అంజయ్య, ఎంపీడీవో గోవిందరావు, తాసీల్దార్ సువర్ణరాజ్, ఎంఈవో వెంకటయ్య, సీఎంవో రాజేంద్రకుమార్, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, హెచ్ఎంలు, మహిళా సంఘాల ప్రతినిధులు ఉన్నారు.

పీఆర్ఎల్ ఐకి జాతీయ హోదా తీసుకొస్తా..

- ఎంగిలి మెతుకులకు పనిచేసిందెవరో ప్రజలకు తెలుసు
- బీజేపీ పాలమూరు ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 10 : తనను ఎంపీగా గెలిపిస్తే పాలమూర్-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తామని మహబూబ్‌నగర్ బీజేబీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. అధికార అహంతో సీఎం రేవంత్‌రెడ్డి విర్రవీగుతున్నాడని ఆమె ఆరోపించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రెండు రోజుల కిందట సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో తనపై చేసిన ఆరోపణలకు ఆమె కౌంటర్ ఇచ్చారు. మాట్లాడేముందు రేవంత్ ఏ స్థాయి నుంచి వచ్చారో గుర్తు చేసుకోవాలని హితవు పలికారు. సీఎం భాష మార్చుకోవాలని, ఎంగిలి మెతుకులకు ఆశపడి ఎవరు వచ్చారో ప్రజలకు తెలుసునన్నారు. మాట్లాడేముందు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని గుర్తు చేశారు. కాంగ్రెసోళ్లకు ముసల్లపండుగ ముందరుందని, వారికి ప్రజలే సమాధానం చెబుతారన్నారు. కాంట్రాక్టులు, పదవుల కోసం అరుణమ్మ, భరతసింహారెడ్డి బీజేపీలోకి రాలేదని.. మోదీ నాయకత్వంలో రైతులకు మంచిచేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరామన్నారు. కాంగ్రెస్ నుంచి తానేమీ లబ్ధి పొందలేదని.. ఇండిపెండెంట్‌గా గెలిచిన తర్వాతే తన ను పార్టీలోకి ఆహ్వానించారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి కూడా అప్పట్లో కల్వకుర్తి టికెట్ ను ఆశించిన వాడేనని వివరించారు. ఎన్నికల్లో తనను ఓడించడానికే సీఎం రేవంత్‌రెడ్డి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తాను మహబూబ్‌నగర్ జిల్లా వాసినేనని, ఎక్కడ ప్రచారం చేసినా అది తన ఇష్టమన్నారు. స్థానికే తరుడైన మీ అభ్యర్థి వంశీచందర్‌రెడ్డి ఏడు నియోజకవర్గాల్లో తిగుతున్నాడన్నారు. 'అరుణమ్మను విమర్శించే ముందు నీస్థాయి ఏంటో తెలుసుకో.. అసెంబ్లీ ఎన్నికల్లో మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు పనిచేయి.. జిల్లా అభివృద్ధికి నువ్వు ఏం చేశావో? నేనేం చేశానో జిల్లాకు రా.. చూపిస్తా' అని సవాల్ విసిరారు. పీఆర్ఎల్ఐ ప్రాజెక్టుతో జాతీయ ఉపాధ్యక్షురాలికి సంబంధం లేదని.. మీరు ఆరోజు ఎంపీగా ఉండి ఎంచేశారని ప్రశ్నించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడుంది? రాహుల్ ప్రధాని ఎలా అవుతాడో! నాయకులు భ్రమలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పద్మజారెడ్డి, కొండయ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు యాదయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు

మక్తల్ టౌన్, ఏప్రిల్ 10 : ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి బుధవారం ప్రకటనలో పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మైనార్టీలందరూ సుఖసంతోషాలతో రంజాన్ పండుగ చేసుకోవాలని ఆ అల్లాను వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

సకాలంలో టీకాలు వేయాలి

ఊట్కూర్, ఏప్రిల్ 10 : నియమిత సమయంలో, క్రమం తప్పకుండా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలని వైద్య సిబ్బందిని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి శైలజ ఆదేశించారు. బుధవారం ఆమె ఊట్కూర్ పీహెచ్‌సీని సందర్శించి వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించారు. వ్యాక్సిన్ నిల్వ, పంపిణీని క్రమం తప్పకుండా రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు భవాని, శ్రీలత, ఎంపీహెచ్ఈవో విజయ్‌కుమార్, స్టాఫ్ నర్సులు నాగమ్మ, రాజశ్రీ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో స్వపరిపాలన

కృష్ణ, ఏప్రిల్ 10 : మండలంలోని గుడెబల్లూర్ 1వ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల బోధనకు వారి తల్లిదండ్రులు ఆకర్షితులయ్యారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అపూర్వ, కమల, భారతమ్మ, ఏఎన్ఎం ఫర్వీన్‌భాను, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

16న పీయూలో జయంత్యుత్సవాలు

పాలమూరు, ఏప్రిల్ 10 : పాలమూరు విశ్వవిద్యాలయంలో ఈనెల 16న జగ్జీవన్‌రామ్, అంబేద్కర్, పూలే జయంత్యుత్సవాలను లైబ్రరీ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డా.నాగం కుమారస్వామి తెలిపారు. భారత జాతి నిర్మాణంలో జగ్జీవన్‌రామ్, అంబేద్కర్, పూలే పాత్ర అనే అంశంపై విద్యార్థులకు పీజీ కళాశాలోని సెమినార్ హాల్‌లో బుధవారం క్విజ్, పాటలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. విజేతలకు 16న బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డా.అర్జున్‌కుమార్, డా.ప్రదీప్, డా.విజయ్‌భాస్కర్, డా.రవీందర్‌గౌడ్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

పరిహారం ఇవ్వాలి

నారాయణపేట, ఏప్రిల్ 10 : మండలంలోని అప్పక్‌పల్లి శివారులో ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా దవాఖాన ఏర్పాటుకు భూములు అందజేసిన రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం కోరారు. బుధవారం భూసేకరణ బాధితులతో కలిసి కలెక్టరేట్ ఏవో నర్సింగరావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా దవాఖాన నిర్మాణానికి జాజాపూర్‌కు చెందిన రైతులు 32 ఎకరాల భూమిని అందజేశారన్నారు. బాధితులకు ఇంతవరకు పరిహారం ఇవ్వలేదని, ప్రభుత్వం స్పందించి అందజేయాలని కోరారు. కార్యక్రమంలో రైతులు దామోదర్‌గౌడ్, బాలకిష్టయ్యగౌడ్, అనిల్‌గౌడ్, కనకప్ప, భారతమ్మ, అల్లంపాషా పాల్గొన్నారు.

భూత్పూర్‌లో తనిఖీలు

భూత్పూర్, ఏప్రిల్ 10 : పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పట్టణంలోని చౌరస్తాలో అదనపు ఎస్సీ సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. 30మంది కేంద్రం, స్థానిక పోలీసులు ఈ తనిఖీ నిర్వహించారు. ఎన్నికల వేళ వాహనాల్లో డబ్బును అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), ఏప్రిల్ 10 : చిన్నచింతకుంట మండలం పల్లమర్రి గ్రామానికి చెందిన మోహన్ ట్రాక్టర్ ద్వారా బుధవారం ఊకచెట్టు వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నాడు. విషయం తెలిసిన ఎస్సై శేఖర్ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని ట్రాక్టర్ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

విగ్రహావిష్కరణకు రావాలని ఆహ్వానం

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఏప్రిల్ 10 : చిన్నచింతకుంట మండల కేంద్రంలో ఈనెల 14వ తేదీన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. అందులో భాగంగా కార్యనిర్వాహకులు బుధవారం స్థానిక ఎమ్మెల్యే జీఎంఆర్ నివాసానికి వెళ్లి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరారు. అలాగే ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నిర్వాహకులు

పండుగలు శాంతియుతంగా నిర్వహించాలి

- ఎస్సీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, ఏప్రిల్ 10 : పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సీ యోగేశ్ గౌతమ్ అన్నారు. బుధవారం పట్టణంలోని ఈద్గా వద్ద బందోబస్తు ఏర్పాట్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. రంజాన్ పండుగ సందర్భంగా ఈద్గాలు, మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా డైవర్షన్ పాయింట్లు, పెట్రోలింగ్, పికెట్స్ ఏర్పాటు చేస్తామన్నారు. సోషల్ మీడియాపై నిఘా ఉంచామని, ఎవరైనా అనుచిత పోస్టులు పెడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. సమాజంలో శాంతి స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సీఐలు శివశంకర్, రాంలాల్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పోలీసులకు సూచనలు ఇస్తున్న ఎస్సీ యోగేశ్ గౌతమ్

సృజనాత్మకతను వెలికితీయాలి

- డీఈవో రవీందర్

పాలమూరు, ఏప్రిల్ 10 : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం తొలిసారి ప్రేరణ ఉత్సవ్‌ను ప్రారంభించిందని డీఈవో రవీందర్ అన్నారు. బుధవారం నిర్వహించిన కార్యక్రమానికి డీఈవో ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోని 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు అవకాశం కల్పించారని అన్నారు. ప్రతి పాఠశాల నుంచి ఎంపికైన బాల, బాలికలకు జిల్లా స్థాయిలో ప్రేరణ ఉత్సవ్‌లో పాల్గొనే అవకాశం కల్పించారన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించే కార్యక్రమాన్ని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ పాఠశాలలో నిర్వహించామని, దీనికి నోడల్ అధికారిగా పాఠశాల ప్రిన్సిపాల్ సురేందర్‌ను నియమించినట్లు తెలిపారు. పోటీల్లో 33 పాఠశాలల నుంచి 66మంది విద్యార్థులు, 35మంది గైడ్ టీచర్స్ పాల్గొన్నారన్నారు. ప్రతిభ కనబర్చిన 15మంది బాలికలు, 15 మంది బాలురను పర్సనల్ ఇంటర్వ్యూకు ఎంపిక చేసి ఒక బాలుడు, ఒక బాలికను గుజరాత్‌లో జరిగే ప్రేరణ కార్యక్రమానికి ఎంపిక చేశామన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఏఎంవో శ్రీనివాస్, గీతాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఈవో

ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు

- కలెక్టర్ ఆదేశాలతో కూల్చివేసిన అధికారులు

మరికల్, ఏప్రిల్ 10 : మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ కొన్ని రోజుల కిందట అఖిలపక్ష నాయకులు తాసీల్దార్, కలెక్టర్‌ల కు వినతి పత్రం అందజేశారు. ఈక్రమంలో కలెక్టర్ స్పందించి ఫిర్యాదు చేసిన ప్రదేశంలో ప్రభుత్వ స్థలం ఎంత ఉందో సర్వే చేసి చెప్పాలని సర్వేయర్‌ను ఆదేశించారు. కాగా ప్రభుత్వ స్థలంలో అక్రమంగా నిర్మాణం చేపట్టారని తేలింది. దీంతో పనులు ఆపాలని కార్యదర్శి సూచించినా నిర్మాణదారులు వినలేదు. దీంతో బుధవారం తెల్లవారుజామున కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ఐలు సుధాకర్‌రెడ్డి, శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను తొలగించారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడితే సహించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ భూమిని కాపాడిన అధికారుల తీరుపై అఖిలపక్ష నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

రేపు జిల్లా జట్టు ఎంపికలు

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 10 : పట్టణంలోని మినీ స్టేడియంలో ఈనెల 12వ తేదీన అండర్ 14, 16, 18, 20 విభాగాల్లో మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ పరుగుపందెం పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా అథ్లెటిక్స్ జట్టును ఎంపిక చేయనున్నట్లు అథ్లెటిక్స్ అసోషియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ బుధవారం తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28న సూర్యాపేటలోని ఎస్‌వీ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగే 3వ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని, ఆసక్తి గల క్రీడాకారులు 12న ఉదయం 6గంటలకు హాజరుకావాలని కోరారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

భూత్పూర్, ఏప్రిల్ 10 : మండలంలోని మహాత్మా జ్యోతిభాపూలే, కస్తూర్బా పాఠశాలల విద్యార్థులకు బుధవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. మహాత్మా జ్యోతిభాపూలే పాఠశాలలో 132 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా ఏడుగురికి కండ్ల అద్దాల అవసరం కాగా, కస్తూర్బా పాఠశాలలో 130 మంది విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా 20మందికి అద్దాలు అవసరమైనట్లు డాక్టర్ రబ్బు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఫయాజ్, అధికారులు ప్రశాంతి, ప్రవళిక, ఏఎన్ఎంలు శ్యామల, వెంకట్నర్సమ్మ, హెల్త్‌అసిస్టెంట్ శ్రీనివాసులు ఉన్నారు.

లెప్రసీ లక్షణాలుంటే వైద్యులను సంప్రదించాలి

- లెప్రసీ జిల్లా అధికారి జరీనాభాను

నవాబ్‌పేట, ఏప్రిల్ 10 : లెప్రసీ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెం